

# అతడు చేసిన సహాయం

"అవనీంద్ర"

ఇంకా ప్రొద్దు పోలేదు. పౌర్ణమి వెన్నెల అప్పుడే జగత్తును ఆవరించింది. ఆ చల్లదనంతో పాటు సుఖవంతంగా గాలి చెట్లని ఊల్లలాడిస్తోంది. మేమిద్దరం చెప్పలేని ఊహాలోకాలలో విహరిస్తున్నాం. నా ఊహాలు ఎన్నో కావు కాని, ఒక విషయం చుట్టూనే అవి ఝంకారం చేస్తున్నయ్. దాని ప్రతిఫలం కూడా పొంది, పడవలసిన పాట్లు పడ్డాను. నేనెప్పుడూ గతజీవితాన్ని పునరావృత్తి చేసుకోటంతో కాలం కష్టంగా వెళ్లబుచ్చుతున్నాను. ఇక తెలియని భవిష్యత్తునుగూర్చి అనవసరంగా ఎందుకు ఎక్కువ బాధ పడాలి? అప్పుడప్పుడు నా మిత్రునివైపు క్రీగంట చూస్తూనే ఉన్నాను. అతడూ ఆలోచనా నిమగ్నుడయే ఉన్నాడు. అతనికళ్ళలో దూరదృష్టి గోచరమవుతోంది. ఆ పాలవెన్నెలలో అతనిముఖం నిజంగా అందంగా కనిపిస్తోంది.

"నీ ఆలోచనలకి ఒక దమ్మిడీ ఇచ్చుకుంటాను!" అని నేను అతని ధ్యానాన్ని భంగపరచాను. అతడు ఉలిక్కిపడి, నావైపు తిరిగి చిరునవ్వు నవ్వాడు.

'ఓ! నా ఊహాలు ఒక దమ్మిడీయే కాదు, అంతకన్న వెయ్యిరెట్లు ఎక్కువ విలువచేస్తయ్ నిర్మలా! అని నవ్వాడు. 'నేను చాలాముఖ్యమైన విషయాలనుగూర్చే గాఢంగా ఆలోచిస్తున్నాను. ఆలోచిస్తూ మళ్లా ఆశ్చర్య నిమగ్నుణ్ణౌతున్నాను-' అన్నాడు.

'దేనినిగూర్చి, అంత ఆశ్చర్యం?' అని నేను తాపీగా పక్కగానున్న ఒకగడ్డిపోచ తుంచుతూ నెమ్మదిగా అడిగాను. మళ్లా అతను నిశబ్దంగా ఉన్నాడు. అతడు అంత ఆలోచనా నిమగ్నుడై ఉండటం ఎప్పుడూ చూడలేదు. నావైపు కొన్ని క్షణాలపాటు చూచి 'నువ్వు నన్ను పెళ్ళిచేసుకోటానికి ఇష్టపడతావా అని ఆశ్చర్య పడుతున్నాను నిర్మలా!' అన్నాడు.

నేను తుంచిన గడ్డిపోచ వేళ్ళసందునుంచి అప్రయత్నంగాజారిపోయింది. అతడు ఒకబాంబు నామీద విసిరినా అంత ఆశ్చర్య పోయేదాన్ని కాదు. శ్రీనివాస్ నా చిన్ననపు స్నేహితుడు. నేను అనంతంగా కట్టిన పేకమేడ హఠాత్తుగా కూలిపోయినప్పుడు నన్ను రక్షించిందితడే; నేను కార్య కారణాలను గమనించకుండా ఆ అయోమయపు కాలంలో అంతులేకుండా కొట్టుకుపోతున్నప్పుడు, నన్ను వారించి నప్పటికీ ఆ అసత్యమైన నీటి బుడగ బద్దలైనప్పుడు, మనస్సు పూర్వపు విషయాన్నిగూర్చి నొప్పించకుండా, శమనోపాయాన్ని కలిగించిందితడే; నాకు తెలివి లేక, అజ్ఞానంలోపడి బాధపడి, మానసికంగా ఆత్మహత్య చేసుకున్నంత వేదనను పడుతూంటే నన్ను ఓపికగా కార్యకారణాలను వాదించి మామూలు స్థితికి తీసుకువచ్చిందితడే! జీవితంలో అతనికి అనేక విధాలుగా ఋణపడ్డాను. ఇప్పుడతను ఒక గౌరవమైన పదవి నిస్తున్నాడు. అలాంటి గౌరవం యే స్త్రీ అయినాసరే పొందటానికి ఎంతో అదృష్టవంతురాలై ఉండాలి. కాని నేను అతను యిచ్చిన గౌరవాన్ని ఎలా స్వీకరించను? నేను శ్రీనివాస్‌ని తక్కువగా గౌరవిస్తూంటే తప్పకుండా అతడిచ్చిన గౌరవాన్ని స్వీకరించేదాన్ని. అల్లా కాదు. వివాహం అంటే నాకు అర్థంలేదని తోస్తోంది. శ్రీనివాస్‌ని వివాహమాడటానికి వెయ్యిరెట్లు ఉన్నతంగా ఉన్న ఒక పదవియందుంచి పూజిస్తున్నాను.

నేను అతని నెప్పుడూ నొప్పించలేదు. ఎందుకంటే, యీ ప్రపంచంలో యేదీ నిశ్చయం కాదనుకున్న సమయంలో నాకు నిశ్చయత్వాన్ని చేకూర్చాడు శ్రీనివాస్.

నేను సానునయంగా 'శ్రీనివాస్! నాకన్న నే నెవర్నో ఎక్కువగా నీవే యెరుగుదువు! నా లోపాలు నీకు తెలుసు. నీవు యీ ప్రపంచంలో యెవరైనా చూపదగిన దానికన్న వెయ్యిరెట్లు యెక్కువ దయచూపావు నాయెడల. కనీసం నీవు నాకు చేసిన ఉపకారానికి కృతజ్ఞతని తెలుపుకోవాలి. ఈ జగత్తులో నున్న అత్యుత్తమమైన స్త్రీ నీకు భార్య కాదగింది. నేను నీకు తగను. నీకు నేను సుఖాన్ని చేకూర్చలేను. నా మనస్సులో యితరమైన భావాలేమీ లేవు. నేను బ్రతికున్నా చచ్చిందానిలో లెక్క!' అని ప్రసంగాన్ని అంతం చేశాను. అదయిన తరువాత విపరీతమైన నిర్లిప్తత నన్నావరించింది!

'నిర్మలా! గతాన్ని మర్చిపోవా? నీవు జీవితాన్ని అతి కఠోరంగా చేసుకుంటున్నావు. నీవు నీ స్నేహపుష్పాలతో బలహీనమైన మాలగుచ్చావు. దారం తెగిపోయింది. మళ్లా ఆ పుష్పాలని కూర్చుకుందాం. అంతకన్న గట్టి దారంతో మాల తయారు చేద్దాం. నన్ను నమ్ము నిర్మలా?' ఇంకా అతను చెప్పుకుపోయాడు. నీకున్నదంతా నా కర్పించమని నేను కోరటం లేదు. నన్ను గాఢంగా ప్రేమించమనికూడా నిన్నడగటం లేదు. నీవు ఇవ్వదలచుకోని వాటిని ఇమ్మని కోరటం లేదు. మనిద్దరం ఒంటరివాళ్లం. నీకీ నిబంధనలలో నమ్మకం లేకపోయినప్పటికీ నీ గౌరవ ప్రతిష్ఠలని కాపాడాలన్న ఉద్దేశ్యంతోనే అడుగుతున్నాను. ఉభయుల శ్రేయస్సుకూ తగినది వివాహమనే నేనడుగుతున్నాను. నన్ను వివాహం చేసుకుంటావా?'

నేను శరణార్థిని. నేను నా స్వదేశంనుంచి వెళ్లిపోవాల్సివచ్చింది. నా స్వజనం అంతా శత్రువులచే నిహతులయ్యారు. నాకు డబ్బులేదు. శ్రీనివాస్ శరణాలయంలో కలిశాడు. నన్ను అక్కడనుంచి బైటికి తీసుకొచ్చి నాకో జీవిక కల్పించాడు చిన్న పిల్లలకు చదువుచెప్పే ఉపాధ్యాయినిగా. ఆ దుర్భరమైన దారుణమైన కష్టదినాలు దాటిపోయినయ్. ఆ బాధనుంచి నివారణ పొంది ఇప్పుడే సేదదేరుకుంటున్నాను. అప్పుడు నాకు మనోహర్‌తో స్నేహమయింది.

మనోహర్, ఒడ్డుపొడుగూ ఉన్న మనిషి. చక్కని శరీరచ్ఛాయ. ఎప్పుడూ నవ్వుతూండే ముఖం. అతడు నా హృదయాన్ని క్షణాలమీద హరించాడు. నా సర్వస్వమూ అతని కర్పించాను. కాని హఠాత్తుగా నా ప్రేమ పుష్పాన్ని కాలదన్ని ఎక్కడికో మాయమయ్యాడు! కొంత కాలంపాటు విపరీతమైన ఆందోళనతో, అతనిని అమాయకంగా నమ్మిన పొరపాటును నిందించుకుంటూ కొన్ని రోజులు వెళ్లబుచ్చాను. కాని ఎందుకో యింకా ఆశ! అతని దగ్గరనుంచి ఫలాని చోట ఉన్నట్లు వర్తమానం రాకపోతుందా? అని. మరి కొంత కాలానికి ఇదంతా వట్టి మిథ్య అనీ, కేవలం ఊహ మాత్రమేననీ గ్రహించాను. నేను మనోహర్‌ని ఎంత ప్రేమించానో ఇప్పటికీ తలుచుకుంటే నేను జీవించలేననిపిస్తుంది.

నేను ఆ దుఃఖంతో క్రుంగి కృశిస్తూండగా శ్రీనివాస్ నాకు శరణ్యమయ్యాడు. అతని బాహుబలం క్రింద నాకు సుఖమూ, దుఃఖ నివృత్తీ కలిగినయ్. అతడు ఒక స్త్రీ జీవితంలో పురుషులకన్న అతీతమైన, అమూల్యమైన విషయాలున్నవనే జ్ఞానాన్ని కలగజేశాడు. నాకు సరియైన కుదురుబాటు కలగటానికి సంవత్సరం పట్టింది. శ్రీనివాస్ అంతవరకూ విపరీతమైన సహనాన్ని చూపించాడు. ఇప్పుడు 'నానుంచి' కూడా రక్షించటానికి పూనుకున్నాడు!

శ్రీనివాస్‌కు నాయెడల విపరీతమైన అనురాగం ఉందని నాకు తెలుసు. అలాంటి అనురాగం కలగటానికి అతనికి నేనేం చేశానో నాకు యిప్పటికీ తెలియదు. నేను మొదట, అతడు అడిగిన దానికి కొంచెం ఆలోచించటానికి వ్యవధినిమ్మని అడుగుదామనుకున్నాను. కాని మళ్లా మనస్సు మార్చుకున్నాను. ఏం లాభం? ఒక సంవత్సరంలో మార్చుకోలేని మనస్సు ఒక వారంలో యెలాగూ మారదు. అందువల్ల అతనిని వివాహమాడటానికి ఒప్పుకొన్నాను.

మా వివాహం అతిప్రశాంతంగా జరిగింది. కొద్దిరోజులపాటు సుఖజీవితాన్ని గడపటానికి ఒక పర్వతస్థలానికి వెళ్లాం. గతాన్ని గూర్చి తలవకూడదని ఎంతో గట్టిగా ప్రయత్నించాను.

వివాహాన్ని గూర్చి నా ఊహలు నాకున్నయ్. ఏ స్త్రీకుండవు? కాని వివాహదినాన నేనంత ప్రశాంతంగా ఉండగల్గుతానని నేనెప్పుడూ అనుకోలేదు. శ్రీనివాస్ చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ప్రయాణపు ఆసాంతం వరకూ చాలా కులాసాగా కబుర్లు చెప్పాడు. సాయంత్రానికి ఇంటికి చేరుకున్నాం. మా సేవకుడు మాకు స్వాగతం ఇచ్చాడు. భోజనానంతరం కణకణ మండుతున్న నిప్పుదగ్గిర చలి కాచుకోటానికి కూర్చున్నాం. శ్రీనివాస్ మరింత బొగ్గువేశాడు మంటలోకి. నేను రేగుతున్న అగ్నిజ్వాలలోని వింతవింత రంగుల్ని, క్రిందినుంచి నీలమైన పొగలో కలిసేవరకూ అతిజాగ్రత్తగా పరిశీలిస్తున్నాను. ఆ తన్మయతలో నా ఊహాగానపు తలుపు తటాల్న తెరుచుకుంది! మరింకో మంట దానిలోంచి వస్తున్నట్లు గమనించాను.

మనోహర్ నాకు ఎదురుగా కుర్చీలోకూర్చొనున్నాడు. అతని చిలిపికళ్లు అతిప్రశాంతంగా ఉన్నయ్. "నిర్మలా, జగత్తంతటికీ నాకింకెవ్వరూ లేరు నీవుతప్ప. ఒకే ఒక నిర్మల! నా హృదయాన్ని ఆవేశించింది! నిన్ను అతిగాఢంగా ప్రేమిస్తున్నాను నిర్మలా! నీవు నన్ను విడవనని వాగ్దానంచేయి ప్రియా! నిన్నెప్పుడూ మరువలేనని నీహృదయంతో నా హృదయం పెనవేసుకుంది. నేను ఎక్కడికివెళ్ళినా నీవు నా తలపుల్లో విహరిస్తూనే ఉన్నావు సుమా!

ఎంత చక్కని మాటలు! ఆ ఎఱ్ఱటి మంటలు అతనికంటిగ్రుడ్లలో ప్రతిబింబించినయ్! నేనప్పుడు మరింకో స్వచ్ఛమైన పరమాత్మలోకి చూస్తున్నట్లనిపించింది. నేనేదో గొణిగి మళ్లా పైకి చూచాను. శ్రీనివాస్ ఇదంతా గమనిస్తున్నాడు. నా ఊహాగారపు తలుపు తటుక్కున మూసుకుంది! నేనేమన్నానో నాకే తెలియదు. కాని విపరీతంగా యేడ్చాను. నేను ప్రేమించలేని పురుషుని వివాహమాడినందుకు సిగ్గిల్లాను. కాని శ్రీనివాస్ అలాంటివాడుకాదు. నన్నెంతో ప్రేమించాడు. ఓ దేవుడా! నా గతాన్ని ఇక మరువలేనా? నా వ్యథితహృదయానికి వేరే శమనోపాయం లేదా?

"నిర్మలా! బాగా అలసిపోయినట్లున్నావు. వెళ్ళిపడుకో. నేనీలోపుగా తలుపులన్నీ జాగ్రత్తగా వేసివస్తాను." అని శ్రీనివాస్ నన్ను లేపాడు. నేనెంతసేపు దుఃఖించానో నాకే తెలియదు! దిండుమీద తలవాల్చగానే గాఢమైన నిద్రలో మునిగిపోయాను.

ఒక పదిహేను దినాలు సుఖంగా గడిపాం తర్వాత. మళ్ళా ఇదివరలోవలె శ్రీనివాస్ కలిగించిన ఉత్సాహంలో ఉత్సాహంగా ఆడుతూ, పాడుతూ రోజులు అతితేలికగా గడిపాను. నన్ను శ్రీనివాస్ అనేకవిధాల సుఖపెట్టాడు. అతనికి ప్రకృతిలోని అనేక విషయాలను గూర్చి బాగా తెలుసు. పక్షుల్ని గూర్చి, చెట్లనుగూర్చి, రాళ్ళనుగూర్చి, ఒకటేమిటి అనేకమైన వాటిని గూర్చి నాకు చక్కని కథలుగా చెప్పాడు. అతడు నిజమైనభర్తగా నేనప్పుడప్పుడు గ్రహిస్తూ వచ్చాను.

నాభర్తకు విపరీతమైన పని ఉండటంచేత, పర్వత ప్రాంతంలోంచి సమతలంలోకి మళ్ళా వచ్చాం. అతడు ఒక పెద్ద వ్యాపారవేత్త. దానివల్ల అంతులేని ధనాన్ని గడించాడు. అతడు తన వ్యాపారంలో మునిగిపోయి ఉన్నప్పటికీ నన్ను అనేక విధాలుగా సుఖపెడుతూనే ఉన్నాడు. తరచు,సినిమాలకి వెళ్లేవాళ్లం, ఉద్యానవనాల్లో తిరిగే వాళ్లం. అతని జీవితాశయం కేవలం నన్ను సుఖపెట్టడానికా, అనిపించింది.

నేనూ అది గ్రహించిన క్షణంనుంచీ అతనికి తగిన భార్యగా అతని సౌకర్యాలకి భంగం రాకుండా చూస్తూవచ్చాను.

కాని మనోహర్ని ప్రేమించిన విధంగా శ్రీనివాస్ని ప్రేమించటం అసంభవం అనిపించింది. మనోహర్ ఎలాంటివాడైనా, అతని వెర్రి వేషాలకి తావు ఇచ్చికూడా అతిగాఢంగా ప్రేమించాను. ప్రేమ విషయంలో ఆరాధించదగినంత మిన్నగా అతనిని ఆరాధించాను. అతడు మెట్టిన స్థలాన్నికూడా పూజించాను. నేను ప్రేమించినంతగా అతనిని యీ ప్రపంచంలో యే స్త్రీకూడా ప్రేమించి యుండదు. కాని అతడు నన్ను కాలదన్నాడు.

ఒక పురుషుడు అమాయకపు స్త్రీ ప్రేమ నర్థించి, మోకరించి, యెందుకు ఆరాధించాలి? ఆమె ప్రేమించి అతనికి సర్వస్వమూ సమర్పించినప్పుడు, నిర్దాక్షిణ్యంగా ఆ ప్రేమను యెందుకు

కాల తన్నాలి? పైపెచ్చు పురుషులు మమ్మలను నమ్మరానివారుగాను, చంచలలుగాను పిలుస్తూ ఉంటారు.

వారాలు మాసాలలోకి మారినయ్. నేను హాయిగా, సుఖంగా, నా భర్తతో కాపరం చేస్తున్నాను. మే మిద్దరమూ క్లబ్బుకు వెళ్లినప్పు డొక రోజున హఠాత్తుగా మనోహర్‌ని ముఖాముఖి కలిశాను. 'మనోహర్!' నాగుండె ఒక్క తృటిసేపు ఆగినట్లనిపించింది. ఇదివరకు యెంత అందంగా నవ్వుతూ ఉన్నాడో అల్లాగే ఉన్నాడు. అతడు నన్ను చూడగానే చేతులు బారగా జాపి యెంతో ఆప్యాయంతో దగ్గరికి వచ్చాడు-మా యిద్దరికీ యే విధమైన కాలవ్యవధీ లేనేలేనట్లు!- అతనికళ్ళల్లోని చూపులు పూర్వం వలెనే చిలిపిగా, కౄరతనంగానూ, అవే పొగడ్తలు, అవే అతిశయోక్తులు, అతని నోటినుంచి అనర్గళంగా వెలువడినయ్.

'అదేమిటి నిర్మలా! ఇదివరకు కన్న యెంత అందంగా ఉన్నావ్! నిన్నెప్పుడూ ఇంత సౌందర్యంతో చూడలేదుసుమా!' అని. నాకే ఆశ్చర్యం వేసింది. అతని మాటలు ఇదివరలో వలెకాక అతి వెగటుగా తోచినయ్. ఇదివరలో నన్ను మురిపించిన అతని చూపులు, అతని చేష్టలు నాకిపుడు విపరీత అసహ్యాన్ని కలిగించినయ్. మనోహర్ నిజమైన ప్రకృతిని యిప్పుడు ప్రత్యక్షంగా గమనించాను. అతని జీవితానికి గమ్యమనేది లేదు. అలాటి దళారి మనిషితో నా కెలాటి సుఖం గలుగుతుందని అనుకున్నానో! ఒట్టి భ్రమ. నామనస్సు వెంటనే నా భర్తకడకు పరుగులిడింది. అతని కిలాటి నిరుపయోగమైన దళారి పొగడ్తలు పనికిరావు. అతని సాంత్వన వాక్కులతో యే స్త్రీ హృదయాన్నయినా అరి కట్టగలడు. వీరిద్దరి మధ్యా యెంతటి తారతమ్యము! ఇక యిద్దరినీ అర్థం చేసుకున్నాను. నేనిప్పుడు మనోహర్‌తో నిర్భయంగా, నిర్లిప్తంగా మాట్లాడగలను.

'మనోహర్! నిన్ను మళ్లా చూడటం సంతోషమైంది. యింతకాలం యెక్కడున్నావ్?' అని అడిగాను. మూర్ఖుడైన మనోహర్ అతని దళారి మాటలలో అర్థం లేదని ఇంకా తెలుసుకోలేదు కాబోలు పాపం. నన్ను తన ప్రక్కనే ఒక సోఫాలో కూర్చో పెట్టుకున్నాడు. అతడేమి చెబుతున్నాడో నాకే తెలియదు. నేను వినిపించుకోనుకూడాలేదు. నేనునాభర్తనుగూర్చి ఇంకా ఆలోచిస్తున్నా. నా భర్త సహనమే తను పుగా చేసుకున్నాడు. నన్నెంతో ప్రేమించాడు! ఎంత స్వార్థరహితంగా ప్రేమ నిచ్చాడు! ఏ స్త్రీకూడా నా భర్త చూపిన ప్రేమకన్న మిన్న అయినదానిని కోరుతుందా? అసంభవం. అప్పుడు హఠాత్తుగా నాకు జ్ఞానోదయం కలిగింది. నేను యింతకాలం నిజంగా ప్రేమిస్తున్నది నా భర్తనే కాని మనోహర్‌ని కాదని. నేను ఎంత గ్రుడ్డిదాననై పోయాను! నేను నా హృదయాన్ని అతని కర్పించి నా మనస్సులో ఉన్న నిజమైన భావాలని నా భర్తకి విశదంగా చెప్పాలి. అప్పుడు యెంత సుఖంగా ఉండగలడో నా భర్త!

ఈ ఊహలతో చెప్పలేని స్త్రీసహజమైన సిగ్గు నా ముఖాన్నావరించింది చెప్పజాలని ఆనందంతో నా ముఖం ప్రకాశించింది విధి వైపరీత్యం యేమని చెప్పాలి? సరిగ్గా అదే సమయంలో నా ప్రియభర్త మేం కూర్చున్న హాలు ముందర ద్వారం వద్దకు వచ్చి నిలబడ్డాడు. నా తన్మయతలో మనోహర్ నా చేతిని తన చేతిలోకి తీసుకున్నాడని నాకు తెలియలేదు. అది నా భర్త చూశాడు. ఇప్పుడు నా భర్త యేమనుకుంటాడు! అతడు నా నవ్వును అపార్థం చేసుకున్నాడేమో! ఇంకా మనోహర్‌ని ప్రేమిస్తున్నా ననుకున్నాడేమో! నేనులేచి అతని వద్దకు వెళ్లే లోపుగానే అతడు వెనుకకు మరలి వెళ్లిపోయాడు. నేను వెంటనే అతనివద్దకు వెళ్లి జరిగిందంతా చెప్పాలి.

నన్ను నేనే నిందించుకుంటూ వెళ్లబోతూ లేచాను. మధ్యలో ఇద్దరు స్నేహితురాండ్రు అడ్డగించారు. మర్యాద కోసం వారితో మాట్లాడ వలసి వచ్చింది. వెంటనే వాళ్లని వదిలించుకుని బయటకు వచ్చాను. నా భర్త కనుపించలేదు. అక్కడ సేవకుల నడిగాను. చూడలేదన్నారు. కార్లు నిలిపే స్థలానికి వెళ్లాను, మా కారు కనుపించలేదు. కాలి నడకనె త్వరగా యిల్లుచేరుకున్నాను. అతడు వెళ్లవచ్చునే స్థలాలకన్నిటికీ ఫోను చేశాను. జాడ తెలియలేదు. 'ఏదైనా ప్రమాదానికి పాలుపడలేదు కద!' అని హాస్పిటలుకి ఫోను చేశాను. ఆ రోజున ప్రమాదాలేం

లేవని తెలిసింది. ఇక చేయదగిందిలేక ప్రశాంతంగా భర్తయింటికివచ్చేవరకూ వేచియున్నాను. సేవకులు యిళ్లకు వెళ్లారు. రాత్రి పొద్దుపోయింది. భర్త యింకా రాలేదు. ఒక్కతెనే కూర్చుని విచారించాను. కొద్ది కునుకుకూడా పట్టిందేమో. తలుపు చప్పుడుతో గభాలున లేచాను. నాభర్త తలుపు తెరిచాడు. నన్ను అలాగే కుర్చీలో ఉండటం చూచి ఆశ్చర్యాన్ని సూచిస్తూ, 'ఇంకా పడుకోలేదా?' అని దగ్గిరకి వచ్చి పలుకరించాడు.

'లేదు,' అని సమాధానం చెప్పి ఊరుకున్నాను. నా యెదురుగా వున్న కుర్చీలో తనూ కూర్చున్నాడు. ఇద్దరం చాలాసేపు నిశ్శబ్దంగా కూర్చున్నాం. అతడెక్కడికి వెళ్లాడో చెబుతాడని ఊహించి మాట్లాడకుండా ఊరుకున్నాను: కాని అతనూ నిశ్శబ్దంగా ఉన్నాడు! అందుకని నేనే అడగాల్సొచ్చింది!

'ఎక్కడికి వెళ్లారు?'

'ఆఁ...'అని ఉలిక్కిపడి నావైపుచూచాడు. అతడు దేనిని గూర్చో తదేకంగా ఆలోచిస్తున్నట్లు గ్రహించాను. 'ఏంలేదు, అలా షికారుగా వెళ్లివచ్చాను.' మళ్లా నిశ్శబ్దం ఆవరించింది. నేను అసలు విషయం విశదపరుద్దామని ప్రయత్నిస్తుంటే నాభర్త తన నిశ్శబ్దతతో మరీ కష్టపరుస్తున్నాడు. 'పురుషులెందుకింత మూఢంగా వుంటారు అని అనిపించింది. నేను మనోహర్‌ని గాఢంగా ప్రేమిస్తున్నప్పుడు తాను నాయెడల అతి ప్రేమగా ఉన్నాడు. కాని యిప్పుడు నా పొరపాటు గ్రహించినప్పుడు దానిని గూర్చి వివరంగా చెబుదా మనుకున్నప్పుడు అనవసర విఘ్నాన్ని కల్పిస్తున్నాడు. ఏమైనాసరే ఆ రాత్రే అసలు సంగతంతా అతనికి విన్నవించుకుండామని నిశ్చయించుకున్నాను.

"నాకివాళ మనోహర్ కనిపించాడు" అన్నాను. నాభర్తలో యేవిధమైన పరివర్తనా లేదు. కొంతసేపు అతనిని పరికించాను. అతని ఆలోచనలను నేను గ్రహించ లేకపోయాను. ఎందుకింత నిర్లిప్తంగా ఉన్నాడివ్వాళ! నాకు నిజంగా కోపమేవచ్చింది. కనీసం అతడు నా ముందు వాస్తవాన్ని దాచకుండా తన మనస్సులో యేముందో చెప్పాల్సింది.

"నేను చెప్పింది వినిపించిందా మీకు?" నేనడిగాను కొంచెం కటువుగా.

"ఆహా వినిపించింది."

"అయితే మీకా విషయమై చెప్పదగిందేం లేదా?"

నాభర్త నా కళ్ళల్లోకి చూశాడు వింతగా. అప్పుడు నేను అతనెంత బాధపడుతున్నాడో గ్రహించాను. అతనికళ్ళలో అమితబాధ గోచరిస్తోంది. అతని హృదయంలోని ఆవేదనను గమనించలేకపోవటం నాదెంత పొరపాటు! నా హృదయమే ఉద్వేగంతో కంపించిపోయింది. నేను వెంటనే అతనిదగ్గిరికి వెళ్ళి సుఖం చేకూరుద్దామనుకున్నాను. నాలోనున్న మాతృహృదయం ఒక్కమాటుగా మేల్కొంది. కాని నేనా వింతపరివర్తనను తొక్కిపట్టాను. అతనివద్దకు నన్ను రప్పించింది జాలికాదని నిరూపించాలని మళ్లా తోచింది. ప్రేమ యెంతటి ఉదాత్తమైనదో అతనికి చూపుదా మనుకున్నాను, అందుకు వేచియున్నాను.

"నిర్మలా! నీవేచెబుతావని నేనూరుకున్నాను. మనోహర్‌ని నీవు కలుసుకున్న తరువాత యేం జరిగింది?" అని నాభర్త ప్రశ్నించాడు.

"ఏం జరిగింది?"అని నేను కొంటెగా రెట్టించి నవ్వాను. అతను బాధపడ్డాడు. "మీ రెందుకు లేచిపోవాలి మేమిద్దరం కూర్చున్నప్పుడు?" అని నేనతనిని మరింత బాధించాను.

"ఏముంది, నా అవసరమేముందని బయటికి వెళ్ళాను. మీరిద్దరూ హాయిగా, సుఖంగా మాట్లాడుకోటం చూచాను" అని ఎత్తిపొడుపుగా అన్నాడు.

'నిజమే, నే నుత్సాహంగా ఉన్నాను. మిమ్మల్ని చూడంగానే మిమ్మల్ని అతనికి తెలియచేద్దామని ఉత్సాహపడ్డాను, కాని మీరు పారిపోయారు. నాకు చాలా నిరాశ కలిగింది. కోపంకూడా వచ్చింది.'

'నాకిదివరకే తెలుసు నతను' అన్నాడు.

'తెలుసును. కాని మీరు వెళ్లాడిన తరువాత మనం యెప్పుడూ కలవలేదుగా అతన్ని. మళ్లా చూపించి మీరెంతటి ఆదర్శ భర్తయో అతనికి నిరూపిద్దా మనుకున్నాను. కాని మీరే వెళ్లిపోయారు.'

వారి ఇంకా పాతం శాస్త్రి ఆయన తగ్గ లేదు. అందుకని అతనికే దగ్గరగా వెళ్ళి, అతని భుజం మీద చేయివేసి, 'మీరు దేనికీ ఇంత కష్టపడవలసిన అవసరం లేదనుకుంటాను, మీకు చేయవలసినది ఏమీ చేయటం లేదనుకుంటా. మా కిప్పుడిక్కడ ఏమైనా అడ్డమయిందా?' అని అడిగాను. వెంటనే శాస్త్రి నావైపు చూశాడు.

'కాని అమ్మగారూ! అక్కడ నిలబడి ఉన్న వాళ్ళందరూ ఆ సమయంలో భయంతో అవునేమోగా చూస్తుంటే నిజం కనిపించాలి.'

'నిజంగానా? నాకా సృష్టే లేదు. నాకు కంటికి కనిపించేవి కారణం చెప్పకూడదా? వాళ్ళలాటి అదృష్టవంతులైన, ఆ ప్రియమైన శిష్యుల అనుభవం పొందడం తనకు కొంచెం ఇష్టం మాత్రం అయినా శాస్త్రి నిన్న దగ్గిర కూర్చుని తిరిగి చూసాడు. అప్పటినుంచి నాకు తెలుసు, అంత

దేవుడు తెలిసిపోయింది. ఇప్పుడు ఆ గ్రామస్థులంతా సమీపంలో కూర్చున్నారు. చల్లగా నాతోపాటు నన్ను సాధారణంగా ప్రారంభించి ఎదురుగా కూర్చున్నారు. సాధారణంగా నాకు తెలుసు. ఇప్పుడు అని నాకు అంతా చెప్పి తాను శ్రీరాముని అనుభవం పొందాడు.

"ఈ మాటే నిజం. నరసింహ ప్రేమమయం లేదన్నమాట?"

"లేదు. ఆయన శిష్యుల ప్రేమమయం లేదు. దీనికి తమ హృదయంలో ఉన్నా నిండి. నరసింహలాటి భక్తుల నిజమైన ప్రేమను పొందించారు. వారిని కలిసిన ప్రేమ, స్వామీ ప్రత్యక్షమైంది, అంతే. మా అనుభవం ప్రేమను తేలిక చేసి కలిగింది. నిన్న రాత్రి నా ప్రశ్నలకు జవాబుగా చెప్పాను. నేను చాలా కాలం నిర్మలంగా ప్రేమించింది మీకు అందే. నేను మీకు అదృష్టమైన భార్యగా ఉండాలని కోరుకున్నాను!"



శ్రీవాన్ శ్రీ రమణ మహర్షి : గొలుసు చిన్నలతో.